జిల్లాకు నూతన ఉపాధ్యాయులు

- 71 మంది టీచర్లుగా ఎంపిక..
- నేడు నియామక పత్రాలు అందజేయనున్న సీఎం

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీ-2024లో జిల్లాలో 93 పోస్టులకు గాను, ప్రస్తుతం 71 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు డీఈవో మాధవి మంగళ వారం ఒక ప్రకటనలో వెల్లడించారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను అధికారులు ఇటీవల పరిశీలించి, నివేదికను రాష్ట్ర విద్యాశాఖకు పంపించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను విద్యాశాఖ సోమవారం రాత్రి ప్రకటించింది. వారి వివరాలను https://peddapallideo.com/ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు డీఈవో తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నట్లు డీఈవో వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులను హైదరాబాద్ తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు పాస్‌పోర్టు సైజు ఫొటోను వెంట తెచ్చుకోవాలని, డీఈవోను కలిసి సమావేశానికి సంబంధించిన గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థులు బుధవారం ఉదయం 6 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్‌కు రావాలని సూచించారు. జిల్లాలో 93 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా, డీఎస్సీలో మెరిట్ సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను 1:3 నిష్పత్తి ప్రకారం పరిశీలించారు. కోర్టు కేసుల కారణంగా స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 5 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల అభ్యర్థుల జాబితాను విద్యాశాఖ విడుదల చేయలేదు. దీంతో 88 పోస్టులకు సంబంధించి 202 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లనను పరిశీలించారు. 17 పోస్టులకు సంబంధించి కొందరికి అర్హత లేకపోవడం, కొన్ని పోస్టులకు అభ్యర్థులు లేకపోవడంతో భర్తీ చేయలేదని డీఈవో తెలిపారు. దీంతో జిల్లాలో 71 మందికి ఉపాధ్యాయులుగా పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

జేఎన్‌టీయూలో ఆయుధ పూజ

రామగిరి, అక్టోబర్ 8: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఆయుధ పూజ నిర్వహించారు. దసరా సెలవులకు ముందు ఏటా ఆయుధ పూజ నిర్వహిస్తారు. సరస్వతీ మాత విగ్రహానికి వెండి కిరీటాన్ని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తొడిగారు. కళాశాలలోని అన్ని విభాగాలు, కార్యాలయాలు, ల్యాబ్‌లలో అర్చకుడు విజయసారథి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీఈ సతీష్, సూపరింటెండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇన్‌చార్జి రమణ, ఏవో సుమన్, అధ్యాపకులు, ఔట్ సోర్సింగ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి మనుగడకు కొత్త గనులు రావాలి

గోదావరిఖని, అక్టోబర్ 8: తెలంగాణలో సింగరేణి మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు రావాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం జీడీకే 1 సీహెచ్‌పీలో జరిగిన గేట్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న గనులు 10-15 ఏళ్లు కొనసాగుతాయని, భవిష్యత్‌లో కొత్త గనులు రాకుంటే సింగరేణి మనుగడ కష్టమని అన్నారు. ఇక్కడ ఏఐటీయూ ఉపప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, వెంకటరెడ్డి, బండి మల్లేశ్, దొంత సాయన్న, మానాల శ్రీనివాస్, వెంకన్న, రవి, నాగేంద్ర, కుమార్, సమ్మయ్య, జానీమియా ఉన్నారు.

భక్తులకు అన్నదానం

మంథని, అక్టోబర్ 8: మంత్రపురి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు లోకే కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ప్రముఖ న్యాయవాది లోకే రాధాకిషన్‌రావు, లోకే సుధాకర్‌రావు దంపతులు, లోకే మనోహర్‌రావు, కుటుంబ సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

గోదావరిఖని : బతుకమ్మ వేడుకల్లో సింగరేణి సీఎండీ సతీమణి శారదాబలరాం

కోల్‌సిటీ : బతుకమ్మ వేడుకల్లో మహిళలతో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

రామగిరి : జీఎం కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు

కోల్‌సిటీ, అక్టోబర్ 8: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సద్దుల బతుకమ్మ పండును పురస్కరించుకోని మంగళవారం రాత్రి రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. అంతకుముందు కార్యాలయంలో ఎమ్మెల్యే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటలో మహిళా కార్పొరేటర్లు, ఉద్యోగినుల ఆటపాటలు హోరెత్తించాయి. ఇక్కడ మేయర్ అనిల్‌కుమార్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ అరుణశ్రీ, తదితరులు ఉన్నారు.

జీఎం కార్యాలయంలో ...

గోదావరిఖని, అక్టోబర్ 8: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మంగళవారం సాయంత్రం జీఎం కార్యాలయం ఆవరణలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. బతుకమ్మ పాటలతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ వేడుకలకు సింగరేణి సీఎండీ సతీమణి శారద బలరాం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి ఆర్జీ-1 అధ్యక్షురాలు అనిత లలితకుమార్, మహిళా ఉద్యోగులు ఉన్నారు.

ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో..

రామగిరి, అక్టోబర్ 8: ఆర్జీ-3,ఏపీఏ జీఎం కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు వేడుకలను ప్రారంభించారు.వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, బతుకమ్మ పాటలతో ఉత్సాహం నింపారు. ఈనెల 10న సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో బతుకమ్మ వేడుకలతోపాటు ఫ్యామిలీ డేకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రఘుపతి, సుదర్శనం, ఎస్టేట్ అధికారి అయిలయ్య, డీపీఎం శ్రీహరి పాల్గొన్నారు.

పెద్దపల్లి, అక్టోబర్8: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా మహిళలు రంగురంగుల పూల బతుకమ్మలతో తరలివచ్చారు. బతుకమ్మ ఆడిపాడారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్ ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో

కమాన్‌పూర్, అక్టోబర్ 8: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లలిత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది సీసీలు బతుకమ్మలతో తరలివచ్చారు. కార్యాలయం ముందు బతుకమ్మ ఆడారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

గోదావరిఖని, అక్టోబర్ 8: అంతర్గాం మండలంలోని పలువురికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలంలోని 102 మందికి రూ.1,02,11,832 విలువైన చెక్కులు అందజేశారు. ఇక్కడ ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఇండ్లకు వెళ్లి పంపిణీ

కమాన్‌పూర్, అక్టోబర్ 8: రామగిరి, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కాగా, మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం వారి ఇండ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. పాలకుర్తి మండలంలో 22 మందికి, కమాన్‌పూర్ మండలంలో 41 మందికి, రామగిరి మండలంలెఓ 63 మందికి నేరుగా చెక్కులు అందజేశారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

కోల్‌సిటీ, అక్టోబర్ 8: ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం గోదావరిఖనికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారులు మంగళవారం విరాళాల సేకరణ చేపట్టారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్, మేదరిబస్తీ తదితర వ్యాపార కూడళ్లలో వ్యాపారుల నుంచి విరాళాలు సేకరించారు. వీటిని సీఎం సహాయ నిధికి పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు గాజుల రమేశ్, కాసర్ల రమేష్, దుబాసి శ్రీనివాస్, కోట మహేష్, దబ్బెట పుష్పలత, శ్రావణి, చిలుక రమాదేవి, రాణి, సాహెన, చిలుక సమ్మయ్య, వంశీ, రవి వర్మ, బాల శంకర్, బానయ్య, సతీశ్, రజాక్, రాజు, తిరుపతి, సంపత్, సదానందం, రమాదేవి, నాగరాజు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 8: సైబర్ మోసాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఆదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు సూచించారు. పాత రామగుండంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సైబర్‌క్రైమ్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇక్కడ న్యాయవాదులు గుడికందుల భూమయ్య, శేఖర్, భానుకృష్ణ, షానవాజ్, తదితరులు ఉన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన నేతలు

రామగిరి, అక్టోబర్ 8 :జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను ఎన్‌టీపీసీ అథితి గృహంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంకర్‌ను రాంచందర్ సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, టీబీజీకేఎస్ ఆర్జీ -1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, కల్వల రాజేశం పాల్గొన్నారు,

భక్తులకు అవగాహన

మంథని, అక్టోబర్ 8: షీటీం ఇంఛార్జి ఏఎస్ఐ మల్లన్న హనుమాన్ నగర్‌లోని దుర్గామాత మండపంలో భక్తులకు షీ టీం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. షీ టీం సిబ్బంది సురేష్, బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ రాజు పాల్గొన్నారు.

గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సందడి

ఓదెల, అక్టోబర్ 8: సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. బతుకమ్మను పేర్చడానికి అవసరమైన వివిధ రకాల పువ్వులు అమ్మడానికి పల్లెల్లోకి మంగళవారం పలువురు ట్రాక్టర్లు, బైక్‌లపై రాగా మహిళలు వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. మహిళలు పెద్ద మొత్తంలో పట్టుకుచ్చులు, గునుగు, బంతి, చామంతి, ఇతర రకాల పూలను కొనుగోలు చేశారు.

అంతర్జాతీయ టోర్నమెంట్లలో రాణించాలి

సాహిత్‌కుమార్ ను సన్మానిస్తున్న తహసీల్దార్

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 8: ఇద్లాపూర్‌కు చెందిన బాల్త సాహిత్ కుమార్ టీమిండియా అండర్ -19 జట్టుకు ఎంపిక య్యాడు. ఈనెల 20 నుంచి శ్రీలంకలో జరగనున్న టోర్నమెంట్‌లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా సాహిత్ కుమార్‌ను తహసీల్దార్ వకీల్ అభినందించారు. అంతర్జాతీయ టోర్నమెంట్లలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక కావడం మండలానికే గర్వకారణమని అన్నారు.

క్రీడాకారుడికి అభినందన

రామగిరి, అక్టోబర్ 8: కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్లాపూర్‌కు చెందిన క్రికెట్ క్రీడాకారుడు సాహిత్ కుమార్‌ను ఎస్ఐ చంద్రకుమార్ అభినందించారు. ఈనెల 25న శ్రీలంకలో జరగబోయే క్రికెట్ పోటీలకు సాహిత్ కుమార్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం రామగిరి ఠాణాలో సాహిత్‌ను అభినందించారు. తనవంతుగా క్రికెట్ కిట్ అందజేస్తానని పేర్కొన్నారు.

నేడు ఆర్జీ-2 లో బతుకమ్మ సంబురాలు

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 8 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో బుధవారం బతుకమ్మ, సంబరాలు, ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ఒక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఈఆర్ క్లబ్‌లో సాయంత్రం 6 నుంచి బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల ఆనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీజేపీ సభ్యత్వ నమోదు పరిశీలన

కమాన్‌పూర్, అక్టోబర్ 8: మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు తీరును ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. సభ్యత్వ నమోదును మరింత పెంచాలని కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జంగపల్లి అజయ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, లింగస్వామి, విశ్వతేజ, శ్యాంసుందర్, గట్టు శ్రీనివాస్, పర్వతాలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 8: బీజేపీ సభ్యత్వ నమోదులో పెద్దపల్లి జిల్లా ముందుండాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కల సురేశ్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ఇంటింటికీ వెళ్లి పలువురితో ఆన్‌లైన్ సభ్యత్వం చేయించారు.

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రామగిరి, అక్టోబర్ 8: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంథని సీఐ రాజు సూచించారు. దుర్గామాత మండపాల నిర్వాహకులతో మంగళవారం రామగిరి ఠాణాలో సమావేశమై మాట్లాడారు. శోభాయాత్రలోల డీజే సౌండ్ వినియోగించడానికి అనుమతులు లేవని స్పష్టం చేశారు. దసరా వేడుకల్లో మద్యం తాగి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ఇక్కడ ఎస్ఐ చంద్రకుమార్ ఉన్నారు.

దుర్గాదేవిని దర్శించుకున్న ఏఐటీయూసీ నేత

గోదావరిఖని, అక్టోబర్ 8 : జీడీకే 2వ ఇంక్లైన్‌లోని దుర్గామాతను అమ్మవారిని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ పర్లపల్లి రామస్వామి, నాయులు మిట్ట శంకర్, పులి రవి, పొన్నాల వెంకటయ్య, పెద్దెల్లి శంకర్, మడ్డి కిరణ్, గంగారపు హరీశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All
VEHICLE FOR SALE
★MARUTHI BREZZA zxi BSVI-2023 Model. Vehicle No: TS23G2321, Contact: INDUSIND Bank. Cell: 99593 45748.
NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

'దసరా' దర్శకుడికి సన్మానం

డైరెక్టర్ శ్రీకాంత్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 8: దసరా సినిమా దర్శకుడు ఓదెల శ్రీకాంత్ తన స్వగ్రామం చీకురాయికి వచ్చారు. స్థానిక యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, యువకులు శ్రీకాంత్ దంపతులను సన్మానించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి-త్రివేణి దంపతులు, జేఎన్టీయూ హెచ్ జేసీ రాష్ట్ర కన్వీనర్, మున్నూరు కాపు యూత్ నాయకుడు ఆకుల స్వామి వివేక్ పటేల్, కోమటిపల్లి రాజేందర్ ఉన్నారు.

రైల్వే అధికారులను కలిసిన ఎంపీ

పెద్దపల్లి/ఓదెల, అక్టోబర్ 8: పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోఎసం రైల్వే ఉన్నాతాధికారులను ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మంగళవారం కలిశారు. సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ నాగ్యా, జీఎం అరుణ్‌కుమార్ జైన్‌లను కలిసి పెద్దపల్లి, ఓదెల, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, రేచిని రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఈ ప్రాంతంలో కొత్తగా రైళ్లు వేయాలని, రద్దయిన రైళ్లను పునరుద్ధరించాలని కోరినట్లు పేర్కొన్నారు.

కోల్‌బెల్ట్‌లో మటన్ ధరలు ఫిక్స్

గోదావరిఖని, అక్టోబర్ 8: కోల్‌బెల్ట్ ఏరియాలో ఇప్పటి నుంచి మటన్ రేట్లు ఫిక్స్‌డ్‌గా నిర్ణయించినట్లు రామగుండం కార్పొరేషన్ మటన్‌షాప్ అసోసియేషన్ సభ్యులు జక్కుల తిరుపతి, గోలిక రాము, గాదె తిరుపతి, గజబీంకర్ నర్సోజీ తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. కిలో మేక మాంసానికి రూ. 700, మేకపోతు మాంసానికి కిలో రూ. 800 చొప్పున విక్రయాలు ఉంటాయన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో మూడు అసోసియేషన్లుగా ఉన్న మటన్ వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు కొనసాగించడంతో ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపారు. మూడు అసోసియేషన్‌లు ఒకటిగా ఏర్పడి చర్చించి ఒకే ధరగా నిర్ణయం తీసుకున్నట్లు వారు స్పష్టం చేశారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

ధర్మారం,అక్టోబర్8: ప్రతిభ గల క్రీడాకారులను ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నంది మేడారంలో నందిని యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను మంగళవారం విప్ లక్ష్మణ్ ప్రారంభించారు. ధర్మారంలో ఎంపీపీ కార్యాలయం ఎదుట ఉన్న స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, నందిని యూత్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ

జూలపల్లి, అక్టోబర్ 8 : జూలపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది పని తీరును పరిశీలించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ స్వర్ణ, ఆర్ఐ సందీప్‌రెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమి కేటాయించాలి

మంథని, అక్టోబర్ 8: మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష జరిపారు. అభివృద్ధి పనుల కోసం భూ కేటాయింపుపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మంథనిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మూడెకరాలు, తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు 2. 21ఎకరాలు, కళాభారతి నిర్మాణానికి 8 గుంటలు, కమ్యూనిటీ హాల్ భవనం, ఆర్‌అండ్‌బీ అతిథి గృహ నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 30గుంటలు, అడవి సోమనిపల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబంధిత శాఖలకు బదలాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటికి ప్రస్తుతం మార్కెట్ విలువ చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, ఆర్డీవో హనుమానాయక్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి, ఆర్‌అండ్‌బీ ఈఈ బావ్‌సింగ్, తహసీల్దార్ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ : డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

కోల్‌సిటీ/జ్యోతినగర్, అక్టోబర్ 8: రామగుండంలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, టీయూఎఫ్ఐడీసీ ద్వారా ఇటీవల ప్రారంభించిన పనుల్లో పురోగతి అంశంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం రామగుండంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో మొత్తం 670 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టగా, 570 ఇండ్లు పూర్తి చేసి పెయింటింగ్ వేయిస్తున్నామని, 56 ఇండ్లు ప్లాస్టరింగ్ దశలో ఉన్నాయని, 34 ఇండ్లలో ఇటుకల నిర్మాణం జరుగుతుందని అధికారులు వివరించారు. ఇండ్ల నిర్మాణం పనులను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నగర పాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు

పెద్దపల్లి, అక్టోబర్ 8: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో హసన్‌పర్తి ఈటీసీ ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చేయాల్సిన పనులను గుర్తించాలని, వివిధ శాఖల ద్వారా గ్రామానికి వచ్చే నిధులు అంచనా వేస్తూ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో డీపీవో వీర బుచ్చయ్య, ఈటీసీ కళాశాల ప్రిన్సిపాల్ విజయా నాయక్, ఎంపీడీవోలు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

డీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం

ఓదెల, అక్టోబర్ 8: ఇటీవల విడుదల చేసి